సమాచార విభాగం, కేంద్రీయ కార్యాలయము
ఎస్. బి. ఎస్ మార్గ్, ముంబాయి-400001
ఫోన్: 91 22 2266 0502/ ఫ్యాక్స్: 91 22 2266 0358

భారతీయ రిజర్వు బ్యాంకు
RESERVE BANK OF INDIA
www.rbi.org.in

ఆర్.బి.ఐ/2018-19/218
యఫ్.ఐ.డి.డి. సీఓ. ఎల్.బి.యస్./బీసీ.నం.19/02.08.001/2018-19.

జూన్ 20, 2019

ది చైర్మెన్ & మేనేజింగ్ డైరెక్టర్లు & చీఫ్ ఎక్సిక్యూటివ్ ఆఫీసర్లు
అన్ని లీడ్ బ్యాంకులు.

మేడమ్/డియర్ సర్,

**<u>తెలంగాణా మరియు మధ్యప్రదేశ్ రాష్ట్రాలలో క్రొత్త జిల్లాల ఏర్పాటు – లీడ్ బ్యాంకు బాధ్యతల అప్పగింత</u>**

తెలంగాణా ప్రభుత్వం, ఫిబ్రవరి 16, 2019 వ తేదీ నాటి తమ గెజిట్ నోటిఫికేషన్ జి.ఓ.యం.యస్. నం.18 మరియు 19 ల ద్వారా రెండు క్రొత్త జిల్లాలు ఏర్పాటు చేసినట్లు మరియు మధ్యప్రదేశ్ ప్రభుత్వం సెప్టెంబర్ 29, 2018 వ తేదీ నాటి తమ గెజిట్ నోటిఫికేషన్ నం. యఫ్-1-9-2018-VII-6 ద్వారా వొక జిల్లా ను ఏర్పాటు చేసినట్లు ప్రకటించారు. ఈ క్రొత్త జిల్లాల లీడ్ బ్యాంకు బాధ్యతలను క్రింద వివరించిన విధంగా అప్పగించాలని నిశ్చయింపబడినది:

| క్రమ సంఖ్య | రాష్ట్రం | క్రొత్తగా మలిచిన జిల్లా | ఇదివరకటి జిల్లా | క్రొత్తగా ఏర్పాటుచేసిన జిల్లాల పరిధిలోని రెవెన్యూ డివిజన్/తహసిల్ లు | బాధ్యతలు అప్పగించబడిన లీడ్ బ్యాంకు | క్రొత్త జిల్లాకు కేటాయించిన 'డిస్ట్రిక్ట్ వర్కింగ్ కోడ్' |
|---|---|---|---|---|---|---|
| 1. | తెలంగాణా | ములుగు | జయశంకర్ భూపాలపల్లి | ములుగు రెవెన్యూ డివిజన్ | స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా | 00A |
| 2. | తెలంగాణా | నారాయణ్పేట్ | మహబూబ్ నగర్ | నారాయణ్పేట్ రెవెన్యూ డివిజన్ | స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా | 00B |
| 3. | మధ్యప్రదేశ్ | నివారి | తికంఘర్ | ప్రిత్విపూర్, నివారి మరియు ఓర్చ తహసిల్ లు | స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా | 00C |

2. ఇంకా, క్రొత్త జిల్లాల “వర్కింగ్ కోడ్” లు బ్యాంకుల బియస్ఆర్(BSR) నివేదికల కొరకై కేటాయించబడ్డాయి.

3. తెలంగాణా మరియు మధ్యప్రదేశ్ రాష్ట్రాలలోని ఇదివరకటి జిల్లాలు మరియు ఇతర జిల్లాల లీడ్ బ్యాంకు బాధ్యతలలో ఏ మార్పు లేదు.

మీ విధేయులు

గౌతమ్ ప్రసాద్ బోరా
చీఫ్ జనరల్ మేనేజర్-ఇన్-చార్జ్